న్యాయవాది శ్రీమన్నారాయణ ఇంటిపై ఎన్ఐఏ అధికారుల సోదాలు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలోని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ ఇంటిపై సోమవారం నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దాడులు నిర్వహించింది. ఎన్ఐఏ అధికారులు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు సోదాలు కొనసాగించారు. ఇంట్లో ఉన్న లా పుస్తకాలు, ఫైల్స్, బీరువాలు, మంచాలు, దుస్తులన్నింటిని నిశితంగా ఎన్ఐఏ అధికారులు జల్లెడ పట్టి పరిశీలన చేశారు. ఏ విధమైనటువంటి నక్సలైట్ లకు సంబంధించిన నిషేధిత సాహిత్యం కానీ కేసుకు సంబంధించిన ఆధారాలు వారికి లభించలేదు. శ్రీమన్నారాయణ ఇంటిలోని ఫోన్లను అధికారులు ఆధీనంలోకి తీసుకుని, కుటుంబ సభ్యులను అందరినీ ఒకచోట కూర్చోబెట్టి వారి వద్ద పోలీసు కాపలా ఉండి సోదాలు నిర్వహించారు.ముంచింగి పుట్టు కేసుకు సంబంధించి ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు న్యాయవాది శ్రీమన్నారాయణకు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. విశాఖ జిల్లా ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులోని ముద్దాయిల తరపున ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ముంచింగుపుట్టు, గురజాల కేసులను వాదిస్తున్నానని, న్యాయవాది నైన తన ఇంట్లో మీరు ఎలా శోధనలు నిర్వహిస్తారని శ్రీమన్నారాయణ ప్రశ్నించారు. తాము విచారణ నిర్వహించే బృందాలం మాత్రమేనని కేసుకు సంబంధించినటువంటి పూర్తి వివరాలు తెలియవని ఇన్వెస్టిగేషన్ అధికారులు వేరే ఉంటారని మేము సోదాలు మాత్రమే నిర్వహిస్తామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చాలామంది మేధావులను, కళాకారులను, రచయితలను సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తున్నారని ప్రజల హక్కుల కోసం మాట్లాడడం, పనిచేయటం నేరం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.

మహాత్ముని విగ్రహానికి రంగులు వేసిన పాత్రికేయులు

విశాలాంధ్ర - జగ్గంపేట : రంగులు వెలిసిపోయిన మహాత్ముని విగ్రహానికి అందంగా రంగులు వేసి తీర్చిదిద్దారు జగ్గంపేట నియోజకవర్గ ఏపియుడబ్ల్యుజె పాత్రికేయులు. ఐజేయు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సంఘం, జిల్లా సంఘం ఇచ్చిన పిలుపుమేరకు నియోజవర్గ

కేంద్రమైన జగ్గంపేటలో పాత్రికేయులు సమస్యలపై నిరసన కార్యక్రమాన్ని జగ్గంపేట మండల అధ్యక్షులు చిక్కాల మణికంఠ అధ్యక్షతన చేపట్టారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న గాంధీజీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసేందుకు వెళ్లి ఆ విగ్రహాన్ని చూసి జర్నలిస్టులు ఆవాక్కయ్యారు. వెంటనే జర్నలిస్టులు మహాత్ముని విగ్రహాన్ని శుభ్రపరిచి రంగులు వేశారు. తదుపరి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, జర్నలిస్టుల సమస్యలపై పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన ముందు ఉంచారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ ఏపియుడబ్ల్యుజె అధ్యక్షులు అడపా వెంకటరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై గాంధీ జయంతిని పురస్కరించుకొని సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడపా శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ రాంబాబు, నియోజకవర్గ కమిటీ సభ్యులు సుంకర శ్రీనివాస్, కాపవరపు భాస్కరరావు, జగ్గంపేట, గండేపల్లి, సభ్యులు పాల్గొన్నారు.

మీడియా కంఠం నొక్కుతున్నారు - శివ గణేష్ : దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ మీడియా కంఠం నొక్కే పరిస్థితి కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మారోతి శివ గణేష్ మండిపడ్డారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించేందుకు శివ గణేష్ వచ్చారు. అదే సమయానికి పాత్రికేయులు రంగులు వేయడాన్ని చూసి వారిని ఆయన అభినందించారు. రంగులు వేసిన అనంతరం శివ గణేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగ్గంపేట నియోజవర్గంలో పాత్రికేయులు ఉండేందుకు సైతం భవనం లేదన్నారు. పాత్రికేయులు సమస్యలపై నిరసన తెలియజేయడంతో వారికి సంఘీభావం తెలిపారు.

చంద్రబాబుకు మద్దతుగా నిరాహారదీక్ష

విశాలాంధ్ర - సామర్లకోట : నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి అక్టోబర్ 2 గాంధీ జయంతి పురస్కరించుకుని నిరాహారదీక్ష చేపట్టడంతో వారికి మద్దతుగా సామర్లకోటలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరాహార దీక్ష శిబిరాన్ని సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై వినతి పత్రాన్ని

సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, రాష్ట్ర రైతు సంఘం నాయకుడు కంటే బాబు, కౌన్సిలర్లు బస్సు వాసు, గొర్రెలు జయలక్ష్మిలు మాట్లాడుతూ తప్పుడు కేసు, అక్రమ అరెస్టు చేసిన జగన్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు వల్లూరు దొరబాబు, పడాల వీరబాబు, దేవుళ్ళ శివ, మన్యం రమేష్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. దీక్షా శిబిరం వద్దకు జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మల బాబు చేరుకుని సంఘీభావం తెలియజేశారు.

పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : భారతదేశంలో తెల్లదొరల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా శాంతి, అహింస అనే ఆయుధంతో పోరాడిన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా

స్థానిక మెయిన్ రోడ్లో గాంధీ విగ్రహానికి, పంచాయతీ ఆవరణలో చిత్ర పటానికి ఎమ్మెల్యే సత్తి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాల భాగంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఈ ఎమ్మెల్యే టీ సేవించి తదనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్), సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, రాష్ట్ర బట్రాజ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ఏజీపీ వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కోనాల సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరి దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర - అనపర్తి : ఇటీవల కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధానం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక ఎర్రకాలువ వంతెన పక్కన గల అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబు అక్రమ అరెస్టులను నిరసిస్తూ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో

సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. టీడీపీ వ్యవస్థాపక సభ్యులు, దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి కూడా నిరసన దీక్షలో కూర్చుని రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో చంద్రబాబు నాయుడు, క్వారీ మార్కెట్ ప్రాంతంలో నారా భువనేశ్వరి చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న టిడిపి నేతలు కళ్ళు, నోటికి గంతలు కట్టుకుని చెవులను మూసుకుని నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ హర్ష కుమార్ తనయుడు శ్రీ రాజ్ టిడిపి నేతలకు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

నారా దీక్షకు నారీ ప్రభంజనం

సత్యమేవ జయతే దీక్ష విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే నిరాహార దీక్ష నారీలోకాన్ని కదిలించింది. ప్రతి గ్రామం నుంచి నియోజకవర్గ ప్రాంతానికి మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని నిరాహారదీక్షలో పాల్గొన్నారు. నారా భువనేశ్వరి దీక్ష ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు సాగింది. పలువురు మహిళా నేతలు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్షకు మద్దతు తెలిపారు. జనసేన మహిళలు సైతం సంఘీభావం తెలిపారు. సాయంత్రం చిన్నపిల్లల చేతుల మీదుగా దీక్ష విరమించిన భువనేశ్వరి సభను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు ప్రజల మనిషి అని, అన్నారు. తన తండ్రి, భర్త ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వారు ఏనాడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని అన్నారు. నలుదిక్కుల నుండి ప్రజల మద్దతు చూస్తుంటే తాము కష్టాన్ని మర్చిపోతున్నామని అన్నారు. చంద్రబాబు 25 ఏళ్ల క్రితమే ఐటీరంగం గురించి ఆలోచించి అభివృద్ధి చేశారని, అందుకే యువతకు లక్షలాది ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. చంద్రబాబునాయుడు నిద్ర లేచింది మొదలు పోలవరం , అమరావతి గురించే ఆలోచించే వారని, 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రంలో ఏమీ లేకపోయినా తన శక్తి యుక్తులతో రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు.

మహిళల పైన కేసులు పెట్టినా, అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గకుండా కదం తొక్కుతున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టు వల్ల 105 మంది మృతి చెందారని, ఆ కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటానన్నారు.

భువనేశ్వరి దీక్షకు సీపీఐ మద్దతు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసు ను వెంటనే ఎత్తి వేయాలని కోరుతూ గాంధీ జయంతి సందర్భంగా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన ఒక్కరోజు దీక్షకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, మహిళా సమాఖ్య నేత దుర్గాభవాని, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, జిల్లా సహాయ కార్యదర్శి

రాంబాబు , మహిళా నేత రాణి , సప్ప రమణ బృందం వెళ్లి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఈ దీక్షను ఉద్దేశించి అక్కినేని వనజ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై పెట్టిన కేసుల్లో ఎటువంటి ఆధారాలు లేవని అన్నారు. అరెస్ట్ చేసిన విధానం ప్రజాస్వామ్యయుతంగా లేదని పేర్కొన్నారు. పి.దుర్గాభవాని మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా లోకం భువనేశ్వరికి అండగా ఉంటుందని తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - నిడదవోలు : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం దేను

పాటిస్తూ గాంధీబొమ్మ సెంటర్ లో గల జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి యూనియన్ అధ్యక్షుడు పట్టపగలు ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు కే. దుర్గారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు .ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రసాదు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో పిల్లర్ అయిన జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సేవ్ జర్నలిజం, జర్నలిస్టులకు భద్రత కల్పించాలంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డీ. ప్రకాష్,ఎస్.గంగాధర్.కే. వసంతరాజు, ఎ.శంకర్, జావిద్ సిరాజుద్దీన్, పి. రాజశేఖర్,జీ. వెంకట రమణ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

ఉద్యానవన సహాయకుల హేతుబద్ధీకరణ సరికాదు

విశాలాంధ్ర - సీతానగరం: ఉద్యానవన సహాయకుల హేతుబద్దీకరణ సరికాదు అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సుమారు 1800 ఎకరాల్లో ఉద్యానవన పంటలను రైతులు సాగుచేస్తున్నారు. వీటిలో చాలా వరకూ గోదావరి నదిని ఆనుకొని లంక భూముల్లో ఎక్కువగా

సాగు చేస్తూ రైతులు ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు. ఇప్పటికి మండలంలో మూడు ఉద్యానవన సహాయకుల పోస్టులతో రైతులకు సేవలు అందిస్తున్నారు. ఉద్యానవన పంటలు ఎక్కువ శాతం లంక భూముల్లో సాగు చేస్తుండడం వలన ప్రతీ ఏడాది గోదావరి వరదలు సర్వసాధారణమేనని, అందువలన రైతులు పంటలు నష్ట పోతుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు వస్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకూ ఉన్న పోస్టులను అలాగే ఉంచి ఇంకా అవసరమైన చోట్ల నియామకం చేయాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా విద్యుత్ భద్రతా దినోత్సవం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా సోమవారం మొదటిరోజు నిడదవోలు సబ్ డివిజన్, ఉండ్రాజవరం మండలం, మోర్త సెక్షన్ వద్ద విద్యుత్ భద్రత దినోత్సవం నిర్వహించినట్లు ఉండ్రాజవరం మండల అసిస్టెంట్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిడదవోలు దొరబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిడదవోలు డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి యు బి శ్రీధర్ భవన నిర్మాణ కార్మికులు, రైతులు, విద్యుత్ వినియోగదారులకు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం విద్యుత్ భద్రత నియమాలు పాటించేలా భద్రతకు స్వాగతం పలుకుదాం-ప్రమాదాలకు స్వస్తి పలుకుదాం వంటి నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర - పెద్దాపురం : సేవ్ జర్నలిజం డే పురస్కరించుకుని ఏపీయూడబ్ల్యూజే జిల్లా రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు జర్నలిస్టు సమస్యల పరిష్కరించాలని సోమవారం ఐజేయు కార్యవర్గ సభ్యులు రాకుర్తి రాంబాబు ఆధ్వర్యంలో

పెద్దాపురం మండల విద్యాశాఖ కార్యాలయంలో గాంధీజి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు సత్యాగ్రహ దీక్షను పురస్కరించుకుని జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల తలరాతల మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మొల్లు సూర్యనారాయణ, ఎన్‌పిఎస్ వినాయక్, సిహెచ్ ఈశ్వరరావు, బద్ది కుమార్, రాయవరపు వీరబాబు, పాల్గొన్న ఈ కార్యక్రమంలో పార్వతి పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గున్నం లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి భువనేశ్వరి నివాళి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : చంద్రబాబు నాయుడు అరెస్ట్ పై 'సత్యమేవ జయతే' పేరుతో తలపెట్టిన నిరహార దీక్షకు వెళ్ళే ముందు చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల

వేసి నివాళులు అర్పించారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

అహింసా మార్గమే గాంధీజీ సిద్ధాంతం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : అహింసా మార్గంతోనే ఏదైనా సాధించుకోవచ్చని ఆనాడు జాతిపిత మహాత్మా గాంధీ రుజువు చేశారని, అనేక దేశాలు గాంధీజీ మార్గాన్ని ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తున్నాయని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. 154వ గాంధీ

జయంతిని పురస్కరించుకుని కాకినాడ రూరల్ తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కర్రి పద్మజతో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ తన జీవితమే ఒక సందేశంగా ప్రపంచవ్యాప్తంగా శాంతి, అహింసావాదాన్నే ఆయుధంగా మలచి దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, జడ్పిటిసిలు మురుకుర్తి రామకృష్ణ, యాళ్ళ సుబ్బారావు, వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవళి స్పిన్నర్స్‌లో ఏర్పాట్లను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

విశాలాంధ్ర -పెరవలి : పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలోని రవళి స్పిన్నర్స్ విస్తరణ పనులకు అక్టోబర్ 4 వ తేదీ బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో

ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. ఆఏర్పాట్లును పరిశీలించడానికి తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనింగ్ యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం రవళి స్పిన్నర్స్ ఆవరణ పరిశీలించారు. ఆవరణలోని సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేసే సమావేశ మందిరాన్ని పరిశీలించారు. రవళి స్పిన్నర్స్ ఆవరణలో 150 కోట్ల రూపాయలతో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రోటరీ స్పిన్నింగ్ వీవింగ్ కంపెనీకి సంబంధించి రవళి స్పిన్నర్స్ డైరెక్టర్లు వంక రఘువీర్ సింహాద్రి రవళిలు వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్లిబాబు ఎంఆర్ఓ టి రాజరాజేశ్వరి రవళి స్పిన్నర్స్ మానవ వనరుల అభివృద్ధి అధికారి ఎస్వీ ఎన్ స్వామి సిబ్బంది బి. రాజశేఖర్, గంధం వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది టీడీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర-దేవరపల్లి : రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమేనని గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి డి. సువర్ణ రాజు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం

యాదవోలులో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అక్రమంగా చంద్రబాబు నాయుడు పై కేసులు బనాయించి జైల్లో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నదని అన్నారు. గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి డి. సువర్ణ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంత పాలన సాగిస్తున్నాడని అన్నారు. అనంతరం యాదవోలు గ్రామంలో కాగడాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కొయ్యలమూడి సుధారాణి, దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కొయ్యలమూడి చినబాబు, సుంకర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

కిర్లంపూడి మండలం సోమరాయణంపేట గ్రామంలో సర్వే నెం: 360.3లో 0.04 సెంట్లు, 360/1లో 0.96 సెంట్లు దీని యొక్క ఖాతా నెం: 464 మొత్తం భూమి విరతీ 1.00 ఎకరం గలదు. ఈ నెంబరు గల దస్తావేజులు 22-04-1981 సంవత్సరంలో దస్తావేజు నెం: 911/1981లో మా తండ్రి మోటూరి నూకరాజు కొనుగోలు చేసారు. ఆ దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం ఒరిజినల్ తీసుకుని వెళ్లగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను కనిపించ లేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయ వలసినది కోరుచు న్నాము.

ఇట్లు
మోటూరి బాబ్జి, సోమరాయణంపేట,
కిర్లంపూడి మండలం.
సెల్ : 9704554317

చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

విశాలాంధ్ర - రాజానగరం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతు పలికేందుకు మండలంలోని దివాన్ చెరువు నుండి తెలుగు తమ్ముళ్లతో కలిసి సోమవారం దీక్ష శిబిరానికి తరలివెళ్లారు. ఆయన వెంట జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కందుల సత్యవతి,మాజీ ఎంపీపీ బచ్చు ప్రసాద్,మాజీ జెడ్పీటీసీ కొల్లం రత్నం,మాజీ వైస్ ఎంపీపీ వంక మల్లిఖార్జున స్వామి, ఎస్సి సెల్ జిల్లా నాయకులు ఖండవిల్లి లక్ష్మి, టిఎన్టియుసి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సంగీత సత్తిబాబు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రజా సమస్యల పరిష్కారమే స్పందన లక్ష్యం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్టు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీసు

స్టేషన్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ జిల్లా స్థాయిలో నిర్వహించిన స్పందన కార్యక్రమాన్ని నియోజకవర్గాల వారీగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి 58 అర్జీలు వచ్చినట్లు ఆయన మీడియా సమావేశంలో తెలియజేశారు. వాటిలో ఎక్కువగా సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. అనంతరం ఫిర్యాదుదారులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శేఖర్‌బాబు, ఎస్ఈబి సిఐ అశోక్, ఎస్సైలు, ఎం పవన్ కుమార్, అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఎం. రజిని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన నిర్వహించారు. ఫిర్యాదుదారుల వద్దనుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల

అర్జీలను అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) రజనీ , జోనల్ డిఎస్పిల సమక్షంలో స్వీకరించి ఫిర్యాదిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, చోరీ కేసులు, చీటింగ్ కేసులపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపించి, సమస్యలను జాప్యం లేకుండా తక్షణమే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-దేవరపల్లి : సారా రహిత గ్రామాలుగా అన్ని గ్రామాలను తీర్చిదిద్దవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దేవరపల్లి ఎస్సీబీ సీఐ బి. సుధ పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో సోమవారం నాటు సారా తయారీ నిర్మూలన, సారా రహిత గ్రామాలపై సదస్సులో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె

మాట్లాడుతూ కల్తీ సారా వలన ఎంతో మంది అమాయకులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ సారా, కల్తీ సారా విక్రయదారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎస్సై కే శ్రీహరి రావు, తెలుగుదేశం సీనియర్ నేత కంటిపూడి సుబ్బారావు పేరయ్య స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర - రాజానగరం : మనం ఇచ్చే రక్తదానంతో ఆపదలో ఉన్న మరొకరి ప్రాణం నిలబెట్టవచ్చునిఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షులు మండవెల్లి వెంకన్న బాబు, రాజానగరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల రాంబాబు, జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గ్రంధి నానబ్బులు అన్నారు. మహాత్మా

గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజానగరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన రక్తదాన శిబిరంలో మండవిల్లి వెంకన్న బాబు, తొంటెపు చినబాబు తొలుత రక్తదానం అందించారు. ఈ కార్యక్రమంలో పాలూరి ఏడుకొండలు, తొంటెపు చినబాబు, గ్రంధి రాజా, దుర్గపు నూకరాజు, ముత్తా రామకృష్ణ, గ్రంధి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థికి అంతర్జాతీయ ప్లేస్మెంట్‌లో 28.95 లక్షల ప్యాకేజితో ఉద్యోగం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం విద్యార్థి పడాల కృష్ణారెడ్డి తొలి అంతర్జాతీయ ప్లేస్మెంట్ బిఇఎల్‌సి జపాన్ నందు అద్భుతమైన రూ.28.95 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం పొందినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగం సాధించిన కృష్ణారెడ్డిని చైర్మన్

డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్. రమాశ్రీ విభాగాధిపతి, డాక్టర్ ఎంవి రాజేష్, టెక్నికల్‌హబ్ సిఈఓ బాబ్జీ నీలం తదితరులు అభినందించారు.

మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం గండేపల్లి గ్రామ సచివాలయంలో గండేపల్లి వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో వి210ఎ జిల్లా గవర్నర్ వాసవియన్ సిల్వర్ స్టార్ కెసిజిఎఫ్ శ్రయోభిలాషి కాకి మణికంఠ కుమార్ అధికారిక పర్యటన , మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని గ్రామ సచివాలయంలో నూతనంగా మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను జిల్లా గవర్నర్ చేతులమీదుగా ప్రారంభిం చారు. అనంతరం గ్రామంలో నాలుగు సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కాకి మణికంఠ కుమార్, డిస్టిక్ ఇంచార్జి గ్రంధి లక్ష్మీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తాళ్లపూడి : ట్రాన్స్‌కోలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలన్న తపన తో పాటు, ప్రాణ రక్షణ జాగ్రత్తలు కూడా తీసుకోవాలని, వీటిపై అవగాహన కల్పిస్తూ, ఏ.పి.ఈ.పి. డి.సి.ఎల్ ఆధ్వర్యంలో ప్రక్కిలంక సబ్ స్టేషన్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, డిపార్ట్మెంట్ అందిస్తున్న పరికరాలను ఎలా వినియోగించాలో ఏ.ఈ వెంకట్రావు అవగాహన కల్పించారు. ప్రక్కిలంక, మలకపల్లి,

అన్నదేవరపేట సబ్ స్టేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా మహాత్మునికి నివాళులు

విశాలాంధ్ర-భీమవరం టౌన్: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించేదిశగా పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే దిశగా ఆలోచన చేశారని, అదే ఆయన ఆశయంగా ఉందన్నారు. వాలంటీర్లే స్వయంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తున్నారని అన్నారు.

నిడమర్రులో : ప్రతి ఒక్కరు గాంధీ మార్గంలో నడవాలని, గాంధీజీ దేశానికి అనేక సేవలందించారని ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. సోమవారం గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ఏర్పాటుచేసిన గాంధీ భవనంలో జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో గ్రామ/ వార్డు సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముగ్గళ్ళ యాకోబు, సాగిరాజు జానకి రామరాజు, జడ్పిటిసి సభ్యులు కోడే కాశీ, సంకు సత్యకుమార్, కాళ్ళకూరి సత్యనారాయణమూర్తి, స్వతంత్ర సమరయోధులు మానవత సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మండవల్లిలో : మహాత్మాగాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, గాంధీజీ ఆశయాలు అందరికి ఆదర్శనీయమని శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. మండవల్లి గాంధీ సేవాశ్రమంలో జరిగిన గాంధీజీ జయంతి వేడుకల్లో డిఎన్నార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మహాత్ముని విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ఈవో శివంగనపల్లి శ్రీనివాసరావు,స్థానిక వైసిపి నేతలు, ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలల్లోను,పంచాయితీల నందు,పోలీస్‌స్టేషన్‌లోను గాంధిజి జయంతి కార్యక్రమాలు జరిగాయి.

లింగపాలెంలో: గాంధీ జయంతి వేడుకలను లింగపాలెం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లింగపాలెంలోని తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో, ధర్మాజీగూడెం, లింగపాలెం గ్రంధాలయాలలో ఈ వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మురళీకృష్ణ ,ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి, ఎంపీడీవో ఆశీర్వాదం, మండల వైసీపీ అధ్యక్షులు కొఠారు మోహన్ రావు,లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్, జడ్పిటిసి హరినాథ్ రాజ్, తదితరులు పాల్గొని గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గ్రామ పెద్దలు, గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. గ్రంథాలయ నిర్వాహకులు వెంకటరమణ ,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ప్రతిజ్ఞ : విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులమంతా బాధ్యతగా తమ విధులను నిర్వహిస్తామని ధర్మాజీగూడెంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకలలో వీరు ప్రతిజ్ఞ చేశారు .విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఈ ప్రతిజ్ఞలో పేర్కొన్నారు . విధులు నిర్వహించే సమయంలో భద్రత పరికరాలను వినియోగిస్తామని ఇది తమ కర్తవ్యం అని తెలిపారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు సేవలు అందించడంతోపాటు ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వీరు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

తణుకులో: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఎం ఆర్ వో కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి సోమవారం తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి విడివాడ రామచంద్ర రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట తణుకు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు మండల ఉపాధ్యక్షురాలు తెల్లగరెడ్డి లక్ష్మి, పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ సెక్రెటరీ తామవరపు చిన్న, తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ , జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు , వీర మహిళలు ,విడివాడ అభిమానులు తదితరులు ఉన్నారు.

కైకలూరులో: ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి బి. శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సబ్ జైల్లో ఖైదీల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలకు పాల్పడి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని చెప్పారు. జైలు జీవితం అనంతరం సమాజంలో మంచిగా బతకాలని కోరారు. దీనిలో భాగంగా జైలు ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి.వి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం ఎస్ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి. లక్ష్మణరావు, ఏపీపీ వడ్లానీ శ్రీరామచంద్రమూర్తి,పానల్ అడ్వకేట్స్ ఏ.రాంబాబు, పి పవన్ కాంత్, డి.శివప్రసాద్,జి. జితేంద్ర, సబ్ జైల్ సూపరిండెంట్ అప్పారావు, కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో : ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీ రామమూర్తి తెలిపారు. కె జగ్గవరం గ్రామంలో గాంధీజీ 154వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింసలను ఆయుధంగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహన రావు, అగ్నిపర్తి భిక్షమయ్య, వంటిపల్లి సుబ్రహ్మణ్య, జయ్యవరపు శ్రీనివాస రావు, జయ్యవరపు వెంకటేశ్వరరావు, అద్దంకి రాంబాబు, పంతగాని సోమరాజు మొగులోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో : ప్రపంచంలో ఏ మార్పునైతే నువ్వు కోరుకుంటావో దానికి నువ్వే నాంది పలకాలన్న జాతి పిత మాటలను ఆదర్శంగా తీసుకుని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం మనముందుకు తీసుకు వచ్చి విద్యా, వైద్యం, ఆరోగ్యం, ప్రజా మౌలిక అవసరాలను తీరుస్తూ సంక్షేమ ఫలాలను నేరుగా ఇంటికి అందిస్తూ నిజమైన గ్రామ స్వరాజ్యం తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కిరాణా మర్చంట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గాంధీ జయంతి మహోత్సవాల్లో పాల్గొని నియోజకవర్గ ప్రజలకు గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భద్రాజు శివాజీ, సర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో : గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు సోమవారం కామవరపుకోటలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమర యోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సహాయ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు టీవీఎస్ రాజు అన్నారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తనం చేస్తున్న బ్రిటిష్ దొరల నుండి విముక్తి కోసం పోరాడి దేశాన్ని రక్షించిన స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు వీరమల్ల మధు, కంకిపాటి బుచ్చిబాబు, జి.సత్యనారాయణ, షేక్ అమర్, చలమల శ్రీనివాసరావు, బివి రాఘవులు, టి రావులమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : అహింసను ప్రబోధిస్తూ శాంతి మంత్రంతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన జాతిపిత మహాత్మా గాంధీ అని స్థానిక గ్రంథ పాలకురాలు యు. రాముడు పేర్కొన్నారు. శాఖ గ్రంథాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరో స్వాతంత్ర్య సమర పోరాటయోధుడు లాల్ బహదూర్‌శాస్త్రి జయంతిని కూడా విద్యార్థుల నడుమ ఆమె ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాముడు మాట్లాడుతూ మహాత్మాగాంధీ సహాయ నిరాకరణ ఉద్యమం నినాదంతో భారతదేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, చదువు వరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఠా కార్మికుల నివాళి : దేశానికి పూర్తి స్వాతంత్ర్యం రావడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ముఠా కార్మికులు పేర్కొన్నారు. పట్టణంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ముఠా కార్మికులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొబ్బర చిట్టిబాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం బ్రిటిష్ వారిపై అనేక పోరాటాలు కొనసాగించి మనకు స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయులు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయినపర్తి వెంకటేశ్వరరావు, బొబ్బర సుబ్బారావు, శివ, పండు, అశోక్, రమేష్, చంద్రశేఖర్, బాజీ, రాంబాబు, లాజరు, తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో: మండలంలోని కొమ్ముచిక్కాలలో శ్రీకనకదుర్గ శ్రీవాసవి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బేతాళం సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల తెదేపా మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందినప్పుడు గ్రామాలలో సపరిపాలన జరుగుతున్నప్పుడు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నెరవేరుతుందన్నారు. ఈ సందర్భంగా వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. సంస్థ చైర్మన్ బేతాళం సూర్యనారాయణ గ్రామంలోని 10 మంది పేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేడిశెట్టి బుజ్జి, గుడాల ప్రసాద్, ఎన్ మోహన్ కుమార్, ఎరకరాజు అప్పలరాజు, టి బాబి, రామకృష్ణ, గుంటూరి సీత, గండిబోయిన నాగమణి, గొట్టుముక్కల కోట్లమ్మ, గుంటూరి లక్ష్మీ, వాడపల్లి మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

కన్నాపురంలో : కన్నాపురం గ్రామ సర్పంచ్ ఉప్పల పద్మావతి గ్రామ సచివాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మావతి మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో గాంధీజీ స్ఫూర్తితో ఉమర్ అలీషా రూరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కట్టా లక్ష్మీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ వంతుగా ప్రజల్లో చైతన్యం నింపుతున్నారన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉమర్ అలీషా రూరల్ ట్రస్ట్ ద్వారా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సారథి మాస్టర్, ఎంపిటిసి బాబ్జి,వైసీపీనాయకులు ఉప్పలకృష్ణ, డ్వాక్రా మహిళలు ఎం.ధనలక్ష్మి, ఎం,ఉషారాణి గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో : మహాత్మా గాంధీ మార్గం ఆచరణీయమని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష, కారదర్శులు లయిన్ వేగేశ్న అనంత లక్ష్మి, లయిన్ రూత్ కళ అన్నారు. గాంధీ 154వ జయంతి సందర్భంగా ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగ్గర గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు, లయన్ సత్తి బ్రహ్మా రెడ్డి, లయన్ గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ సత్యం, అహింస, సహాయనిరాకరణ, శాంతి మార్గం జాతి పిత గాంధీజీ ఎంత గానో నమ్మి తుదివరకు వాటిని ఆచారించారని అన్నారు.ఈ కార్యక్రమంలో లయిన్ కాగిత మహంకాళి, లయన్ గాదిరాజు వెంకటేశ్వర రాజు, లయిన్ బొండాడ కేశవ రావు, లయిన్ నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, లయిన్ మంతెన సూర్య నారాయణ రాజు,లయిన్ బొండాడ సూర్య బ్రహ్మానందం, లయిన్ పెన్మెత్స రంగ ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.

సైకో పాలనను అంతం చేద్దాం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ, ప్రభుత్వ తప్పులను ప్రశ్నించిన వారిపై అక్రమ అరెస్టులు, అడ్డగోలు కేసులు పెట్టి వేధిస్తున్న ముఖ్యమంత్రి జగన్ సైకో పాలనను అంతం చేద్దామని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక 38వ డివిజన్ చేపలతూము కూడలిలో తెదేపా ఇచ్చిన పిలుపుమేరకు సత్యమేవ జయతే పేరుతో నిరాహార దీక్ష చేపట్టారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కుల్ని ముఖ్యమంత్రి జగన్ హరిస్తున్నారని విమర్శిం చారు. ఏపి అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చే వ్యక్తి చంద్రబాబు అన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. రాష్ట్రంలో ప్రజల హక్కులు కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని బ్రతికించా లంటే రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ సైకో పాలనను తరిమికొట్టాలన్నారు. ఈ దీక్షలలో బడేటి రాధాకృష్ణ మీనా, ఉండవల్లి అనూష,తేదేపా ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, టిడిపి మీడియా కో ఆర్డినేటర్ జూట్ మిల్ శ్రీను, బెల్లంకొండ కిషోర్, ఎల్. రవీంద్రబాబు, నాయకులు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేంద్రం చేతిలో జగన్ కీలుబొమ్మ

విశాలాంధ్ర-చాట్రాయి: కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి పాటు పడలేని జగన్ చంద్రబాబు అరెస్టుకు మాత్రం ఆతృత చూపించారని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి మండిపడ్డారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆయన సతీమణి భువనేశ్వరి నిరసన దీక్షకు మద్దతుగా మండలంలోని చనుబండ, పోలవరం గ్రామాలలో జరిగిన నిరసన దీక్షలలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక బాబును ఓడించాలని కుతంత్రంతో ఉన్న వాళ్ళందరూ కలిసి కుట్ర పన్ని అప్రజాస్వామిక పద్ధతిలో అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బొంతు సతీష్, పరసా శ్రీను, పలగాని దుర్గారావు, చీదిరాల మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చీపురుగూడెంలో : చీపురుగూడెంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందలపు ప్రసాదరావు కార్యకర్తలకు, నాయకులకు పూలమాలలు వేసి నిరసన దీక్షను ప్రారంభించారు. కృష్ణామిల్క్ యూనిట్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగన్మోహన్ రెడ్డి పాలన తీరుపై ధ్వజమెత్తారు. కార్యక్రమంలో చీకటి చెన్నారావు, మందులపు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతహి సేవ

విశాలాంధ్ర-మండవల్లి: పరిసరాల పరిశుభ్రత జీవన విధానంలో భాగం కావాలని మండవల్లి ఇండియన్‌బ్యాంక్ మేనేజర్ బి.దుర్గారావు అన్నారు. సోమవారం గాంధిజి జయంతి సందర్భంగా ఐక్యవేదిక నాయకులు, బ్యాంక్ సిబ్బంది పిహెచ్‌సికి వెళ్లే రహదారి శుభ్రపర్చటమే కాకుండా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు. తొలుత గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటు ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

వేల్పులకు డాక్టరేట్

విశాలాంధ్ర -భీమవరం: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ చేతుల మీదుగా సోమవారం విజయవాడలో వేల్పుల నాగేశ్వరరావు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వేల్పుల నాగేశ్వరరావు విద్యార్థి దశ నుండే కళారంగంపై మక్కువతో ఎన్నో నాటకాలు, నాటికలు, బుర్రకథలు రచించి ప్రదర్శించి తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందారని కొనియాడారు. తాను రచించి, నటించి, స్వీయ దర్శకత్వంతో రూపుదిద్దుకున్న ది లీడర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ నుంచి రచనల విభాగంలో ప్రథమస్థానం పొంది శ్రీశ్రీ అవార్డు సొంతం చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. జాషువా 128 జయంతిని పురస్కరించుకుని జరిగిన సభకు సంస్థ అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ పెద్దీటి యోహాను అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బిషప్ డాక్టర్ కాటూరి ప్రభుదాస్, ఆర్.ఆర్. గాంధీ నాగరాజన్, డాక్టర్ రంగిశెట్టి రమేష్, విద్యాశాఖాధికారుల సంఘం అధ్యక్షులు ఆదూరి వెంకటరత్నం, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, జి. యస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి మహాత్ముని సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-జగ్గంపేట : అహింసను మించిన ఆయుధం లేదని నిరూపించిన మహనీయుడు గాంధీజీ అని వైసీపీ నేత, వివేకానంద విద్యా సంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ అన్నారు.

గాంధీ జయంతి, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు స్వామి వివేకానంద విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలోనూ, జగ్గంపేట పంచాయతీ కార్యాలయంలోను గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని అన్ని పంచాయితీ కార్యాలయాల వద్ద గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మామిడికుదురులో : స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మామిడి కుదురు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మామిడి కుదురులో ఉన్న గాంధీజీ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గెద్దం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో అలుపెరగని పోరాటం చేసిన మహాత్మా గాంధీ సేవలు ఎనలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అప్పన రామ కృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు నీతిపూడి బాల సత్యనారాయణ, వాకపల్లి రాంబాబు, ఎం. రత్నం తదితరులు పాల్గొన్నారు.

కరపలో: యువత గాంధీని ఆదర్శంగా తీసుకుని ఆయన మార్గంలో పయనించాలని జెడ్పీటీసీ వై. సుబ్బారావు పేర్కొన్నారు. కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ శ్రీలక్ష్మి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీవో కే అప్పారావు సూపరింటెండెంట్ భీమ్ శంకర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయం నందు తాసిల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గాంధీ జయంతిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరప గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్ కార్యదర్శి నాగేంద్ర కుమార్ మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. కరప పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నదు రామకృష్ణ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. మండల విద్యా వనరుల కేంద్రం నందు ఎస్జీవో బుల్లి కృష్ణవేణి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి గాంధీ సాధించిన స్వతంత్రం కోసం కొనియాడారు. మండల గ్రామాలలో జీవహింస చేయకుండా దుకాణాలు మూయించారు.

కపిలేశ్వరపురంలో: అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలంలో వివిధ గ్రామాలలో సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, ప్రభుత్వ సిబ్బంది గాంధీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. అంగర పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీధర్, ఎస్ఐ చంటి, మండపేట ఎస్ఐ అప్పారావులు మహాత్మాగాంధి చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కోరుమిల్లి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ ఆచంట సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభలో జగనన్న కాలనీలో మంచి నీటి సదుపాయం కల్పించాలని, సచివాలయం 1లో డిజిటల్ అసిస్టెంట్ ఖాళీ పోస్టుగా ఉండట వలన, సచివాలయం 2లో వున్న డిజిటల్ అసిస్టెంట్ ఇతర పనులు పై వెళ్ళుట వలన కుల, ఆదాయ, కుటుంబ, పాస్ బుక్‌లు, రేషన్ కార్డులు తదితర సేవలకు ఇబ్బంది పడుతున్నారని సభికులు వాపోయారు. ఈ సభలో ఎంపీటీసీ సుంకర వెంకటేశ్వరరావు, కార్యదర్శి కామేశ్వర రావు, విద్యా కమిటీ చైర్మన్ వింటి సత్తి బాబు, వైసీపీ గ్రామ అధ్యక్షుడు సంకర మూలా స్వామి, టీడీపీ నా యుకుడు సుంకర వీరన్న, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

మండపేటలో: దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. జాతిపిత గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో మండపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బురుగుంట చెరువు సమీపంలో ఉన్న ఇరువురి విగ్రహాలకు ఆయన పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింస, శాంతి మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపించిన మహోన్నతుడు గాంధీజీ అన్నారు. ఆయన పోరాట పటిమ యావత్ ప్రపంచానికి ఆదర్శమన్నారు. గాంధీ ఆశయాలను పుణికి పుచ్చుకున్న లాల్ బహదూర్ శాస్త్రి కూడా అంతటి గొప్పవాడేనన్నారు. గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన శాస్త్రి స్వాతంత్ర్యం కోసం చేసిన ఎన్నో ఉద్యమాల్లో ఆయన పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, 9వ వార్డు కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి, టీడీపీ నాయకులు మేడపాటి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో : స్వాతంత్ర్య సముపార్జనకు విశేష కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీ(154), మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి (119)జయంతిలను బీసీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ కోన సత్యనారాయణ సూచనల మేరకు జిల్లా అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ హాల్ ఎదురుగా ఉన్న కోన నివాసం వద్ద మహనీయుల చిత్ర పటాలు ఏర్పాటు చేసి పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీరమల్లు శ్రీనివాస్, ద్వారపూడి గ్రామ అధ్యక్షుడు తెల్లాకుల శివప్రసాద్, బీసీ నాయకులు చుక్కల అప్పారావు, ఎస్ వెంకటరమణ, శ్రీనివాస్, సందక వీర వెంకట సత్యనారాయణ, కె సాగర్ శ్రీనివాస్, దానబోయిన అప్పారావు, కాంద్రేగుల వెంకట్రావు, మట్టా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో: మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొవ్వూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు పండ్లు, ఆహారపదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రెసిడెంట్ మద్దాల సోమరాజు(నాని), వాసవి క్లబ్ ప్రెసిడెంట్ తీగల రవికుమార్, సెక్రటరీ ఎస్ఎస్ఎన్ మూర్తి, ట్రెజరర్ చెక్క సూర్య గౌతమ్, స్థానిక నాయకులు ఐనం సుబ్రహ్మణ్యం, సాకా పుల్లారావు, గెల్లా బాస్కరరావు, మట్టా సుబ్బారావు, షేక్ బొమ్మన్న చేతులమీదుగా ట్రస్ట్ ప్రతినిధి అయిన మల్లిపూడి ధనరాజు అందజేసారు.

అనపర్తిలో : సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి స్వేచ్ఛ, స్వాతంత్రం సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి, రామవరంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి,జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు సత్తి దేవదాస రెడ్డి, మామిడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో: భారత ప్రజల హృదయాలలో మహాత్మా గాంధీ జీవితం సుస్థిరంగా ఉంటుందని ఆయన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధనల వలన భారత ప్రజలు క్రమశిక్షణ అహింసా మార్గాన్ని అనుసరిస్తున్నారని అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గాంధీ జిల్లా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, ఎంపీటీసీలు పల్లికొండ రామలక్ష్మి, కామిశెట్టి దుర్గారావు సూపరిండెంట్ జి శాంతి వైసిపి నేతలు పాల్గొన్నారు. దేవరపల్లి మండలంలో అన్ని గ్రామాలలోనూ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దుద్దుకూరులో దేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెల్లగా రామకృష్ణ, దేవరపల్లిలో మానవతా దేవరపల్లి మండల అధ్యక్షుడు ఈడుపుగంటి నాగేశ్వరరావు, మానవతా సంస్థ రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ, పప్పు వెంకట రామారావు, ఎలమాటి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు మండలంలో ప్రతి గ్రామ సచివాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రావులపాలెంలో : రావులపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ తాడేపల్లి నాగమణి , ఉప సర్పంచ్ గొలుగూరి ముని రెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తదుపరి గ్రామసభ నిర్వహించి తదుపరి స్వచ్ఛత హీ సేవ-2023 కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ సాక మణికుమారి ప్రసన్నకుమార్, రావులపాలెం మండల జెడ్పీటీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, రావులపాలెం మండల పరిషత్ ఉపాధ్యక్షులు బొక్క ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో : మండల కేంద్రమైన తాళ్ళపూడి లోని గాంధీ బొమ్మ సెంటర్ లో గాంధీ విగ్రహానికి నందన ఫౌండేషన్ అద్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నందన ఫౌండేషన్ సభ్యులు దేవరపల్లి రవి, అలీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చంద్ర శేఖర్, వైకాపా నాయకులు పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో : మహాత్ముడి అడుగు జాడలే నేటి యువతకు స్ఫూర్తి అని దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పేదపాటి రమేష్‌బాబు అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలోని కస్తూర్బా గాంధీ సెంటర్లో పేదపాటి రమేష్ బాబు అధ్వర్యంలో ఘనంగా మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 154వ జయంతి వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా మహాత్మా గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బరోసా ఛైర్మెన్ వలవల వెంకటరాజు, ఉపసర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, కొల్లి శ్రీను, సొసైటీ అధ్యక్షుడు మట్టా వసంత రావు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజానగరంలో: అహింస మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించిన మహాత్మా గాంధీజీ, దేశాభివృద్ధికి నిస్వార్థంగా సేవలందించిన లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలనీ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, భారత దేశ రెండవ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సోమవారం వివిధ కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గాయత్రి విద్యాసంస్థల్లో : ఉప్పు సత్యాగ్రహంతో ఎవత్తు భారతదేశ ప్రజల్లో చైతన్యాన్ని నిప్పండంతో పాటు అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించిన వ్యక్తి మహాత్మా గాంధీజీ అయితే స్వాతంత్ర్యం అనంతరం నిస్వార్థంగా పాలనందించిన దేశ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి చరిత్రలో నిలిచిపోయారని గాయత్రి విద్యాసంస్థలు ప్రధాన కార్యదర్శి వివివిఎస్ఎన్ మూర్తి, విద్యాసంస్థల ప్రిన్సిపల్ దేవి బంగారం అన్నారు. మండలంలోనీ కానవరం గ్రామంలోని గాయత్రి విద్యా సంస్థల్లో జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో : రాజానగరం ఆర్యవైశ్య సంఘం, రాజానగరం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ వద్దనున్న బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు.

కొత్తపేటలో: గాంధీజీ బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జిల్లా అధ్యక్షులు కంచర్ల వెంకటరావు బాబి, జిల్లా మాజీ అధ్యక్షులు నంబూరి రెడ్డియ్య అన్నారు. సోమవారం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షుడు అత్యం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య వర్తక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ జిల్లా అధ్యక్షులు చేతుల మీద ఆవిష్కరింపజేశారు. అనంతరం జరిగిన సభలో నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నంబూరి రెడ్డియ్య పాల్గొని 155 మంది దివ్యాంగులకు దుప్పట్లు, స్టీల్ సామాన్లు, కిరాణా కిట్లుపంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన సంఘ సెక్రెటరీ ఎస్.వినయ్, యువజన కోశాధికారి ఎస్. సాయి కృష్ణ, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉంద్రాజవరంలో: మండలంలోని మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆయా ప్రదేశాలలోని గాంధీజీ , లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల ప్రణాళికలు తయారుచేసి, తీర్మానాలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, వైస్ ఎంపీపీ సరోజ, ఎంపీడీవో జీవీఎస్కె రాజు, సిబ్బంది, ఆయా గ్రామ సర్పంచులు, ఈడుపుగంటి సత్యనారాయణ, మెండే లలిత కుమారి, ఎంపీటీసీ పెదపోలు వెంకటలక్ష్మి, గురజర్ల వీర వెంకట సత్యనారాయణ, సాగి పద్మావతి, కార్యదర్శులు ఎస్ సుదీప్తి, కే.కృష్ణవేణి, ఎండి హసన్ జానీ, వై బాలకృష్ణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం విశ్వప్రసాద్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రెండు సామాజిక వర్గాల ఘర్షణ : పలువురికి గాయాలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్రలో రెండు సామాజిక వర్గాల మధ్య ఏర్పడిన ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన పలువురు గాయ పడినట్లు రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి టిఎస్ఆర్ కే ప్రసాద్ అంగర పోలీస్ స్టేషన్‌లో మీడియాకు తెలిపారు. కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో ఒక సామాజిక వర్గానికి చెందిన యువకులు చేపట్టిన గణేష్ నిమజ్జనం శోభాయాత్ర మరో సామాజిక వర్గానికి చెందిన కాలనీలోకి ప్రవేశించిన సందర్భంగా ఘర్షణ జరిగిందని సబ్ పోలీస్ డివిజనల్ అధికారి ప్రసాద్ తెలియచేశారు. డిజే సౌండ్ సిస్టం ద్వారా సినీ గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్ర జరుగుతుండగా ఇరువర్గాలకు చెందిన యువకులు కవ్వింపు చర్యలకు పాల్పడి రాళ్లు రువ్వుకొని కొట్లాటకు దిగారని పోలీస్ అధికారి వివరించారు. ఈ ఘర్షణలో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయన్నారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి ప్రసాద్ తెలిపారు. మండపేట రూరల్ సిఐ శ్రీధర్, పట్టణ ఎస్ఐ అప్పారావు, స్థానిక ఎస్ఐ చంటి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

సి.ఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు

విశాలాంధ్ర- బిక్కవోలు: బిక్కవోలు మండలంలోని పందలపాక సచివాలయం 1వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి సచివాలయం సిబ్బంది క్షీరాభిషేకం చేశారు. సోమవారం సచివాలయం వ్యవస్థ ప్రారంభమైన అక్టోబర్ రెండో తేదీని పురస్కరించుకుని పందలపాక సచివాలయం1.2 కలిసి సిబ్బంది థాంక్స్ సీఎం సార్ పేరుతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సూరిశెట్టి సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సచివాలయం వ్యవస్థ ఏర్పాటు ద్వారా ఒకే విడతలో తమలాంటి నిరుద్యోగులకు 1.34 లక్షల శాశ్వత ప్రభుత్వఉద్యోగాలను సృష్టించడంతో పాటు లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వేచ్ఛావాయువులు పీల్చాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర - పాలకొల్లు: రాబోయే కాలంలో ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చాలంటే టిడిపి అధికారంలోకి రావడం అత్యవసరమని పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామా నాయుడు అన్నారు.

సోమవారం పాలకొల్లు పట్టణంలోని 16, 30, 31 వార్డులలో సేవా మిత్ర, సాధికార మిత్ర కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ధనాని సూర్య ప్రకాష్, పలువురు ముఖ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.